పత్రికాప్రకటన కాకినాడ మార్చి 15, 2019.

ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియ సవ్యంగా జరగాలి
కౌటింగ్ విధానంపై పూర్తి అవగాహన కలిగివుండాలి.
కౌటింగ్ శిక్షణా తరగతులలో ఎన్నికల పరిశీలకులు జెఎస్విప్రసాద్

ఈ నెల 26వ తేదీన జరగనున్న పట్టబద్రుల నియోజక వర్గ ఎన్నికల కౌటింగ్ ప్రక్రియ సవ్యంగా జరగడానికి సిబ్బంది కౌటింగ్పై పూర్తి అవగాహన కలిగి వుండాలని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మరియు రాష్ట్ర కార్మిక ఉపాధిశాఖల ప్రత్యేక కార్యదర్శి జెఎస్వి ప్రసాద్ సూచించారు. శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్లో ఎమ్మెల్సీ ఎన్నికల కౌటింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులలో జెఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కౌటింగ్ను ప్రాధాన్యత క్రమంలో చేపడతారని, కౌటింగ్ లో పాల్గొనే సిబ్బంది కౌటింగ్ విధానంపై పూర్తి అవగాహన కలిగి వుండడం ద్వారా కౌటింగ్ సజావుగా జరుగుతుందన్నారు. సిబ్బంది శిక్షణల ద్వారా పూర్తి అవగాహన కలిగివుండడం ద్వారా కౌటింగ్ ప్రక్రియ సులభతరమవుతుందన్నారు. ఈ మేరకు కౌటింగ్ సిబ్బంది ఎన్నికల కమీషన్ నిబంధనలు, ఎన్నికల కౌటింగ్ విధానంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, ఏవైనా సందేహాలు వుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు.

ఈ శిక్షణా తరగతులలో కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో 46మంది అభ్యర్థులు వున్నారని, వీరికోసం వినియోగించే బ్యాలెట్ పేపర్ సైజ్ కూడా పెద్దగా వుంటుందని, అదే విధంగా కౌంటింగ్ ప్రక్రియ కూడా ఎక్కువ సమయం పట్టే అవకాశం వున్నందున షిఫ్ట్ లు వారిగా సిబ్బందిని నియమిస్తామని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాలలో 2.90 లక్షల పట్టబద్రుల ఓటర్లు వున్నారని, ఓటింగ్ అనంతరం ఓట్ల లెక్కింపులో అనర్హమైన ఓట్లను విభజించి, అర్హమైన ఓట్లలో ప్రాధాన్యత క్రమంలో ఓట్లను లెక్కించవలసి వుంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపుపై ఎన్నికల నిబంధనలను ఖచ్చింతంగా పాటించి ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని అన్నారు. కౌటింగ్లో సిబ్బందికి అవసరమైన సదుపాయాలను కల్పిస్తామని కలక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, డిఎఫ్ఓ నందిని సలారియా, డిఆర్ఓ ఎమ్.వి.గోవిందరాజులు, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, సిఇఓ సెట్రాజ్ ఎస్.మల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

(ఎన్నికల మీడియా సమాచార కేంద్రం, కలెక్టరేట్)